RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 263 శనివారం జూలై 19 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# వాహనదారుల పాలిట యమ పాశంగ

# మారిన ఆ ఆర్టీఏ చెక్ పోస్ట్

## కాసులు కొడితేనే రైట్ టు రైట్

## లేదంటే తప్పని తిప్పలు



**నల్గొండ జిల్లా మిర్యాలగూడెం వాడపల్లి ఆర్‌టీఏ చెక్‌పోస్ట్: లక్షల్లో జీతాలు అయినా అక్రమ వసూళ్ల దందా**

**నల్లగొండ జిల్లా వాడపల్లి ఆర్టిఏ చెక్ పోస్ట్ లక్షల్లో జీతాలు అందుకుంటూనే, అక్రమ వసూళ్లతో వాహనదారుల రక్తాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్న వాడపల్లి రవాణా శాఖ తనిఖీ కేంద్రం సిబ్బంది తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వాలు మారుతున్నా, అవినీతిపై ఏసీబీ దాడులు జరుగుతున్నా, నల్లగొండ జిల్లా మిర్యాలగూడెం వాడపల్లి ఆర్టిఏ చెక్ పోస్ట్ గతంలో ఏసీబి దాడులు జరిగాయి అక్కడ ఉన్న అధికారులపై కేసులు నమోదు అయ్యాయి అయినా కూడా అదే దోరణీలో వ్యవహరిస్తున్న వాడపల్లి ఆర్‌టీఏ అధికారుల అవినీతి మాత్రం అంతు లేకుండా పోతోందని వాహనదారులు, ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

వాడపల్లి రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో కాసులు ఇస్తేనే వాహనాలకు "రైట్ టు రైట్" వుంటుందని , లేదంటే అనవసరమైన తిప్పలు తప్పవని వాహనదారులు వాపోతున్నారు. ఇక్కడ వాహన పత్రాలు తనిఖీ చేయకుండా, లారీ టైర్లను చూసి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలున్నాయి. "పిండి కొద్దీ రొట్టె" అన్నట్లుగా, వాహనం పరిమాణాన్ని బట్టి అక్రమ వసూళ్ల రేటు పెరుగుతుందని బాధితులు చెబుతున్నారు. ఖాళీ వాహనమైనా, అధిక లోడుతో వెళ్తున్న వాహనమైనా తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌కు, ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణాకు ప్రయాణించే ప్రతి వాహనం నుండి రూ. 500 రూపాయల నుండి. 1000 రూపాయల వరకు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని సమాచారం

## రోజువారీ అక్రమ ఆదాయం లక్షల్లో!

స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం :మన ప్రజా ప్రతినిది తెలుగు పత్రిక వివరణ కోరగాఈ విషయంపై వివరణ కోరగా, చెక్‌పోస్ట్ ఇన్చార్జులు కస్సుబుస్సులాడుతూ, తమ వద్ద ఎలాంటి అక్రమ వసూళ్లు జరగడం లేదని బుకాయించారు. అయితే, వారి తీరు చూస్తుంటే "మేము ఏమన్నా దొంగలమా అన్నట్లుగా ఉందని ఆ ఆర్టిఏ చెక్పోస్ట్ అధికారులు వాహనదారులను అంటున్నారు. ఈ అక్రమాలపై ఏసీబీ, విజిలెన్స్ అధికారులు తక్షణమే దృష్టి సారించి, నల్లగొండ జిల్లా వాడపల్లి ఆర్‌టీఏ చెక్‌పోస్ట్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు లారీ యూనియన్ల డ్రైవర్లు కోరుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ ఈ అధికారుల సిబ్బంది తీరుపై విస్తృత చర్చ జరుగుతున్నప్పటికీ, ప్రత్యేక యంత్రాంగాలు పట్టించుకోకపోవడం విచారకరం. అతి త్వరలో మీ ముందుకు మరో ఎపిసోడ్ 2 (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో )




వాడపల్లి ఆర్‌టీఏ చెక్‌పోస్ట్ ద్వారా రోజువారీ అక్రమ దందా ఆదాయం . 100000 ఒక లక్ష రూపాయల నుండి . 500000 ఐదు లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ అక్రమ వసూళ్లకు ప్రైవేటు వ్యక్తులను నియమించుకొని, అవినీతి సామ్రాజ్యాన్ని ఏలుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ రవాణా మాఫియా వ్యాపారాలను అడ్డుకోవాల్సిన చెక్‌పోస్ట్ సిబ్బంది, సరిగా తనిఖీలు చేయకుండా అక్రమ వసూళ్లకు పెద్దపీట వేస్తున్నారని స్థానికులు సైతం ఆరోపిస్తున్నారు.





RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 03 సంచిక 496 శనివారం 19 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



## ప్రాజెక్టులను అడ్డుకుంటే పోరాటం తప్పదు

**'మీరే మొదలెట్టారు, మీరే అడ్డుకుంటున్నారు?'**

**దత్తత తీసుకున్న పాలమూరుపై ఎందుకింత కక్ష?**

**ఏపీ సీఎం చంద్రబాబుకు రేవంత్ రెడ్డి సూటి ప్రశ్న**

**రాయలసీమ లిఫ్ట్‌కు బ్రేక్ పడాల్సిందే!**

**కేసీఆర్ హయాంలోనే పాలమూరుకు ద్రోహం**

**సీఎం రేవంత్ రెడ్డి**

నాగర్ కర్నూలు జులై 18: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తీవ్ర స్వరంతో విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని కీలక నీటిపారుదల ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఆయన కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా రేవంత్ రెడ్డి, చంద్రబాబును ఉద్దేశించి మాట్లాడుతూ, "మీరే విజ్ఞులు, మీరే కల్వకుర్తిని మొదలుపెట్టారు. మీరు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మొదలైంది. మరి మీ కాలంలో ప్రారంభమైన ప్రాజెక్టులనే అడ్డుకోవడం ఏం న్యాయం?" అని సూటిగా ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డితో పాటు భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులకు అడ్డుపడొద్దని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.గతంలో చంద్రబాబు మిగతా 2లో



# రాజకీయ భూకంపం

బీఆర్ఎస్-టీడీపీ రహస్య భేటీతో ఉప ఎన్నికల వ్యూహాలు!

పాత తరం భేదాలు వర్సెస్ కొత్త తరం సత్సంబంధాలు

ఉప్పు-నిప్పుల కలయిక వెనుక పాత శత్రుత్వం తెరమరుగు?

యువ నేతల కలయిక - తెలంగాణ రాజకీయాలపై ప్రభావం

మారుతున్న రాజకీయ సమీకరణాలకు సంకేతమా

> తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్, టీడీపీల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న శత్రుత్వం అందరికీ తెలిసిందే. టీడీపీ నుంచి వచ్చి, వేరే పార్టీ స్థాపించి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్, చంద్రబాబును తొలి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. ఈ క్రమంలో, కేసీఆర్ ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కు దగ్గరయ్యారు. ఇద్దరు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు తెలుగు రాష్ట్రాల మధ్య అనేక సార్లు చర్చలు జరిగాయి, ఒకరికొకరు కలుసుకుని కష్టసుఖాలు పంచుకున్నారు.

హైదరాబాద్, జూలై 18: తెలంగాణ రాజకీయాల్లో అసాధారణ పరిణామం తెరపైకి వచ్చింది. చిరకాల ప్రత్యర్థులైన బీఆర్ఎస్ మరియు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) యువ నాయకుల మధ్య జరిగిన ఒక రహస్య భేటీ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కలయికపై తీవ్ర ఊహాగానాలు చెలరేగుతున్నాయి. ఇది కేవలం ఒక "డిన్నర్ మీటింగ్" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించినప్పటికీ, ఈ భేటీ వెనుక రాజకీయ వ్యూహాలు దాగి ఉన్నాయన్న చర్చ తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది.ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండగా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నారు. జాతీయ స్థాయిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు పొసగకపోయినప్పటికీ, రేవంత్ రెడ్డి, చంద్రబాబుల మధ్య సత్సంబంధాలున్నాయి. ఇప్పటికే హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఒకసారి సమావేశమై ఇరు రాష్ట్రాల మధ్య విభజన సమస్యల పరిష్కారంపై చర్చించారు. తాజాగా ఢిల్లీలో గోదావరి, కృష్ణా నదీ మిగతా 2లో

## భారీ వర్షం

హైదరాబాద్ అతలాకుతలం

స్తంభించిన జనజీవనం

జలమయమైన రహదారులు

ఎక్కడికక్కడ నిలిచిన రాకపోకలు

పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు

లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు

విద్యుత్ సరఫరాకు అంతరాయం

అంధకారంలో పలు ప్రాంతాలు



2

# 90 పాఠశాలలకు బాంబు బెదిరింపులు

**అధికారులు అలర్ట్**     **ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు**

దిల్లీతో పాటు బెంగళూరులోని 90కి పైగా ప్రైవేటు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం దేశవ్యాప్తంగా కలకలం రేగింది. బెదిరింపు వచ్చిన పాఠశాలల జాబితాలో బెంగళూరులోని మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోనీకి చెందిన స్కూల్ కూడా ఉండటం గమనార్హం. పాఠశాలల్లో భారీగా పేలుడు పదార్థాలను అమర్చామనీ, బాధపడేందుకు మీరంతా సిద్ధంగా ఉండాలని దుండగులు ఈమెయిళ్లు పంపారు.




2

# 'నీటి రాజకీయం'!

**ప్రాజెక్టుల నుంచి బొట్టు బొట్టుకూ క్రెడిట్ వార్!**

**నయా ట్రెండ్ ప్రాజెక్టుల నీరు.. నీటి బొట్టు వెనుక నువ్వా-నేనా?**

**కల్వకుర్తి నుంచి సీతారామం దాకా 'బొట్టుబొట్టులో రాజకీయం'**

హైదరాబాద్, జూలై 18: తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఒక వినూత్న 'ట్రెండ్' మొదలైంది. గతంలో ప్రాజెక్టుల నిర్మాణం, వాటి ఖర్చులు, అవినీతి ఆరోపణలు వంటి భారీ విషయాలపై దృష్టి సారించిన రాజకీయాలు, ఇప్పుడు నీటి విడుదల వంటి అంశాల చుట్టూ తిరుగుతున్నాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదలైన ప్రతిసారీ, అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌ల మధ్య క్రెడిట్ వార్ నడుస్తోంది. ప్రాజెక్టుల చుట్టూ అలుముకున్న ఈ తాజా రాజకీయ వాతావరణం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది.

**కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్:**

ఈ 'వాటర్ వార్'లో ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నాయి. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ సర్కార్ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపిస్తోంది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ప్రాజెక్టులకు పూర్వవైభవం వచ్చిందని, రైతులకు నీరందుతోందని



చెప్పుకుంటోంది. అదే సమయంలో, బీఆర్ఎస్ మాత్రం ఈ ఆరోపణలను ఖండిస్తోంది. ప్రాజెక్టుల నుంచి కాంగ్రెస్ సర్కార్ విడుదల చేస్తున్న ప్రతి నీటిబొట్టు తమ కష్టమేనని, తమ దూరదృష్టితో నిర్మించిన ప్రాజెక్టుల మిగతా 2లో

## బీహార్‌లో ప్రధాని మోదీ ఎన్నికల శంఖారావం

**కాంగ్రెస్-ఆర్జేడీలపై నిప్పులు చెరిగిన ప్రధాని!**

**ఫిర్ ఏక్‌బార్ ఎన్డీఏ సర్కార్' 'కొత్త బీహార్' నినాదం**

**అభివృద్ధి, ప్రతీకార రాజకీయాలపై మోదీ ప్రసంగం**

త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌ను సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ మరియు ఆర్జేడీ పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేదలు, బలహీన వర్గాల పేరుతో ఈ రెండు పార్టీలు కేవలం రాజకీయాలు చేస్తున్నాయని, పేదల నుంచి భూములు తీసుకున్నా వారికి ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యాయని దుయ్యబట్టారు.

2





## 10 ఏళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

**రాబర్ట్ వాద్రాపై ఈడీ చార్జ్‌షీట్ నమోదు**

**ప్రియాంకా కుటుంబానికి అండగా ఉంటా**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

2

## సీఎం కుర్చీ భయంతోనే మంత్రుల ఫోన్ ట్యాపింగ్

**50 సార్లు ఢిల్లీ పోయి...50 పైసలు తెచ్చినవా...**

**హామీలపై ప్రజలు గల్లా పట్టి అడగాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

2



## "సీఎం కుర్చీ భయంతోనే మంత్రుల ఫోన్‌ట్యాపింగ్":

ఖమ్మం, జూలై 18: తెలంగాణ రాజకీయాలు మరోసారి తీవ్ర ఆరోపణలు, సవాళ్లతో వేడెక్కాయి. తన ముఖ్యమంత్రి పీఠానికి ఎసరు పెడుతారనే భయంతో సీఎం రేవంత్ రెడ్డి ముగ్గురు కీలక మంత్రుల ఫోన్లను ట్యాప్ చేయిస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఖమ్మంలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, రేవంత్ రెడ్డికి నేరుగా సవాల్ విసిరారు. "ఆ ముగ్గురు మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం లేదని నీ మనువడి మీద ఒట్టేసి చెప్పే ధైర్యం ఉందా?" అంటూ నిలదీశారు.కేటీఆర్ తన దాడిని ఉధృతం చేస్తూ, "దమ్ముంటే, మగాడివి అయితే చెప్పు. నీ సీటుకు ఎవడు ఎసరు పెడతాడో అని చెప్పి ఇవాళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్లు నువ్వు ట్యాప్ చేయడం లేదా? బయటకొచ్చి నేను వీళ్ల ఫోన్లు ట్యాప్ చేయట్లేదని నీ మనువడి మీద ఒట్టేసి చెప్తావా?" అని ప్రశ్నించారు. ఈ ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలకు అద్దం పడుతున్నాయా అనే చర్చకు దారితీశాయి. కేటీఆర్ తన విమర్శల పదును పెంచుతూ, రాష్ట్రంలో వేలాది మంది ఫోన్లు ట్యాప్ అవుతున్నాయన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. "లై డిటెక్టర్ ముందు కూర్చుని చెప్తావా? మగాడివి అయితే రా. దమ్ముంటే బయటకొచ్చి ఒట్టేసి చెప్పు. చేసేది గలీజ్ పనులు.. మీదికెళ్లి పెద్ద పెద్ద మాటలు" అంటూ రేవంత్ రెడ్డిపై తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు.అంతేకాకుండా, రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలను కూడా కేటీఆర్ ఎద్దేవా చేశారు. "ఓ గల్లీ రౌడీలాగా ఢిల్లీకి పోయి సిల్లీ మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రికి ఒక్కటే చెప్తున్నా... ఇప్పటికి 50 సార్లు ఢిల్లీకి పోయావు... 50 పైసలు అయినా వచ్చాయా? ఢిల్లీకి పోవడం చీకట్లో మోదీ, అమిత్ షా కాళ్లు పట్టుకోవడం. రాహుల్ గాంధీ ఏమో నిన్ను దేకట్లేదు. అపాయింట్‌మెంట్ ఇస్తలేడు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## 10 ఏళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

ఢిల్లీ: కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై షికోపుర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలుల చేయడంపై రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. గత 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను వెంటాడుతోందని విమర్శించారు. రాజకీయ కక్షతో పెట్టిన కేసును ఎదుర్కొంటున్న రాబర్ట్ వాద్రా, ప్రియాంక దంపతుల కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'

## భారీ వర్షం

హైదరాబాద్: హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం అతలాకుతలం చేసింది. శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా కమ్ముకున్న దట్టమైన మేఘాలతో ప్రారంభమైన వర్షం, అల్వాల్, బోయిన్‌పల్లి మీదుగా సికింద్రాబాద్, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్, మణికొండ ప్రాంతాలకు విస్తరించింది. అటు రాజేంద్రనగర్, అత్తాపూర్, గండిపేట్, నాచారంతో పాటు కోఠి, బేగం బజార్, నారాయణగూడ, హిమాయత్‌నగర్‌లలోనూ భారీ వర్షం కురిసింది. పాతబస్తీలోని బార్కస్, చార్మినార్, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, టోలిచౌకి, కార్వాన్ ప్రాంతాలు వర్షానికి పూర్తిగా మునిగిపోయాయి. హైదరాబాద్ వాతావరణ శాఖ వర్షం రాత్రి వరకు కురుస్తుందని హెచ్చరించింది. పరిస్థితి తీవ్రంగా ఉన్నందున భాగ్యనగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించింది. ఇప్పటివరకు మారేడ్‌పల్లిలో అత్యధికంగా 76 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ముషీరాబాద్, మల్కాజ్‌గిరి, ఉప్పల్ ప్రాంతాల్లో 60 నుంచి 73 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కుండపోత వర్షం కారణంగా నగరంలోని డ్రైనేజీలు భయంకరంగా పొంగిపొర్లుతున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

## ప్రాజెక్టులను అడ్డుకుంటే పోరాటం

పాలమూరును దత్తత తీసుకున్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. "ఒకప్పుడు పాలమూరును మీరు దత్తత తీసుకున్నారు. అలాంటి మీరు బాధ్యతగా ఉండి మమ్మల్ని బతకనీయాలి. మా ప్రాజెక్టులు మమ్మల్ని పూర్తి చేసుకోనివ్వండి, వాటిని పూర్తి చేసేందుకు మీరూ సహకరించాలి" అని కోరారు. ఇది కేవలం విజ్ఞప్తి కాదని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని పరోక్షంగా తెలియజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ చంద్రబాబు సహకరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. "మీరు సహకరించకపోతే ఎలా పోరాడాలో మాకు తెలుసు. పాలమూరుకు పౌరుషముంది, పోరాడి సాధించే శక్తి ఉంది. ఈ పోరాటానికి నాయకత్వం వహించే బాధ్యత నేను తీసుకుంటాను" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు, ఇది కేవలం మాటలు కాదని, కార్యాచరణకు సిద్ధంగా ఉన్నామన్న సంకేతాలు పంపారు. నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కొల్లాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పెంట్లవల్లి మండలం జటప్రోలులోని మదన గోపాలస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేసి, మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చాటారు. ఆ తర్వాత జటప్రోలులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కేసీఆర్ హయాంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో పాలమూరు బిడ్డలు నిర్వాసితులుగా మారినా, జీవో 98 ప్రకారం ముంపునకు గురైన పేదలను ఆదుకోవడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. "పాలమూరు సమస్యలు పరిష్కరించి ఉంటే ఇక్కడి ప్రజలంతా వలస వెళ్లే పరిస్థితే వచ్చేది కాదు. కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే పాలమూరు జిల్లా ఎడారిగా మారి లక్షలాది మంది వలసపోయారు" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయం కంటే, కేసీఆర్ హయాంలోనే పాలమూరుకు "ఎక్కువ ద్రోహం" జరిగిందని రేవంత్ రెడ్డి పదునైన విమర్శలు చేశారు.

## రాజకీయ భూకంపం?

జలాల వాటాపై కూడా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఎవరు అధికారంలో ఉన్నా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సయోధ్య కలిగి ఉండటం అందరూ హర్షించదగిన విషయమే. అయితే, ఈ సానుకూల వాతావరణంలో, కేటీఆర్, లోకేశ్ భేటీ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది తాతల కాలం నాటి రాజకీయ భేదాలను యువ నాయకులు అధిగమించే ప్రయత్నమా అన్న ప్రశ్న తలెత్తుతోంది.

**రహస్య భేటీ వెనుక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వ్యూహమా?**

కేటీఆర్, లోకేశ్ భేటీ వెనుక ప్రధానంగా ఏ అంశంపై చర్చ జరిగిందన్నది తెలంగాణ రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై వీరు మాట్లాడుకుని ఉండరని అందరికీ తెలుసు, ఎందుకంటే రెండు పార్టీలు కలిసి పోటీ చేసే అవకాశం లేదు. అయితే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గురించే ఈ ఇద్దరు యువ నేతలు చర్చించి ఉంటారని బలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణించారు. ఆయన 2014లో టీడీపీ గుర్తుపై గెలిచి తర్వాత బీఆర్‌ఎస్‌లోకి మారారు. త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో, ఈ ఉప ఎన్నిక వ్యూహంపైనే ఇద్దరు నేతలు చర్చించి ఉంటారని తెలుస్తోంది. మాగంటి గోపీనాథ్ కుటుంబం నుంచి ఎవరినైనా పోటీకి దింపాలా లేక మరెవరైనా బలమైన అభ్యర్థిని బరిలోకి దింపితే ఎలా ఉంటుందన్న దానిపై వారి మధ్య చర్చ జరిగి ఉండవచ్చని అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఈ భేటీ కేవలం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వ్యూహానికే పరిమితమా లేక భవిష్యత్ రాజకీయాలపై లోతైన చర్చ జరిగిందా అన్నది తెలియాల్సి ఉంది.మొత్తం మీద, కేటీఆర్ మరియు లోకేశ్ అనే ఇద్దరు యువనేతల ఈ అనధికారిక కలయిక మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టిస్తుందనే చెప్పాలి. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో అనేక ఊహాగానాలకు దారితీస్తోంది. ఇది కేవలం ఉప ఎన్నిక వ్యూహానికే పరిమితమా, లేక భవిష్యత్తులో బీఆర్‌ఎస్, టీడీపీల మధ్య ఏదైనా కొత్త రాజకీయ సమీకరణాలకు దారితీస్తుందా అన్నది వేచి చూడాలి. ప్రస్తుతానికి, ఈ భేటీ తెలంగాణ రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు తెర తీసింది. ఈ పరిణామాలు రాబోయే ఉప ఎన్నిక మరియు భవిష్యత్ రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాలి.

## 'నీటి రాజకీయం' !

వల్లే ఇది సాధ్యమవుతోందని బీఆర్‌ఎస్ నాయకులు వాదిస్తున్నారు. నీటి విడుదల తమ పుణ్యమే అంటూ గులాబీ పార్టీ నాయకులు పదే పదే ప్రకటిస్తున్నారు.

**సీతారామ ప్రాజెక్టు వేదికగా హరీష్ రావు 'క్రెడిట్ క్లెయిమ్'**

తాజాగా, భద్రాద్రి సీతారామ ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలను విడుదల చేయడంతో ఈ రాజకీయ వేడి మరింత రాజుకుంది. అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు దగ్గర, మొదటి లిఫ్ట్ పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలు పొలాల్లోకి ప్రవహించాయి. సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల ఆలస్యం కావడంతో, పంటలు ఎండిపోకుండా గోదావరి జలాలను విడుదల చేసినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అయితే, ఈ నీటి విడుదల తమ పార్టీ కృషి వల్లేనని బీఆర్‌ఎస్ గట్టిగా వాదిస్తోంది. మాజీ మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో ఒక పోస్ట్ చేశారు. గతంలో కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్టే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఈ పోస్ట్‌తో సీతారామ ప్రాజెక్ట్ నుంచి జలాల విడుదల క్రెడిట్ తమదేనని హరీష్ రావు పరోక్షంగా చెప్పకనే చెప్పారు.కేవలం సీతారామ ప్రాజెక్టే కాదు, కొన్ని రోజుల ముందు కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేసినప్పుడు కూడా ఇలాంటి రాజకీయ తూటాలే పేలాయి. అప్పుడు కూడా మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్‌లో ఒక పోస్ట్ చేస్తూ, సాగునీరందక అవస్థపడుతున్న లక్షలాదిమంది రైతులతో తరలివచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటేగానీ ప్రభుత్వంలో చలనం రాలేదని, తాము ప్రశ్నించాకే కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారని పేర్కొన్నారు. అది తమ విజయమే అంటూ తమ ఖాతాలో వేసేసుకున్నారు.

ఈ విధంగా ప్రతి లి'నీటి బొట్టు'లిలోనూ రాజకీయం చేయడంతో తెలంగాణ పాలిటిక్స్ మరింత వేడెక్కాయి. రైతాంగానికి సాగునీరు అందించడం ప్రాధాన్యత కలిగిన అంశం కాగా, దానిని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ 'నీటి రాజకీయం' ఏ మలుపు తిరుగుతుందో చూడాలి.

## బీహార్‌లో మోదీ ఎన్నికల శంఖారావం

బీహార్, జూలై 18: త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌ను సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ మరియు ఆర్జేడీ పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేదలు, బలహీన వర్గాల పేరుతో ఈ రెండు పార్టీలు కేవలం రాజకీయాలు చేస్తున్నాయని, పేదల నుంచి భూములు తీసుకున్నా వారికి ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యాయని దుయ్యబట్టారు. యూపీఏ పాలనలో బీహార్‌పై ప్రతీకార రాజకీయాలు సాగించారని విమర్శించారు. మోతీహారిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో 'బనాయేంగే నయా బిహార్, ఫిర్ ఏక్‌బార్ ఎన్డీఏ సర్కార్' అనే సరికొత్త నినాదాన్ని అందించి పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

**నిధుల కేటాయింపుల్లో వ్యత్యాసం: యూపీఏ, ఎన్డీఏ పాలనల పోలిక**

మోదీ తన ప్రసంగంలో గత పదేళ్ల యూపీఏ పాలన, ప్రస్తుత ఎన్డీఏ పాలనలో బీహార్‌కు కేటాయించిన నిధులను గణాంకాలతో సహా పోల్చి చూపారు. "కేంద్రంలో కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన యూపీఏ ప్రభుత్వం ఉన్న 10 ఏళ్ల కాలంలో బీహార్‌కు కేవలం రూ. 2 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. ఇక్కడి నితీశ్ కుమార్ ప్రభుత్వంపై ప్రతీకారం తీర్చుకున్నారు" అని ప్రధాని ఆరోపించారు.

"అదే 2014లో నాకు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చారు. నేను అధికారంలోకి వచ్చాకా ఈ ప్రతీకార రాజకీయాలకు ముగింపు పలికాను. గత 10 ఏళ్ల ఎన్డీఏ పాలనలో బీహార్ అభివృద్ధికి అనేక నిధులు కేటాయించాను. అంతకుముందు ఎన్నడూ లేని విధంగా బీహార్ అభివృద్ధి చెందింది" అని మోదీ స్పష్టం చేశారు. బీహార్ అభివృద్ధి చెందితేనే దేశం కూడా ప్రగతి పథంలో నడుస్తుందని, అయితే ఇక్కడి యువతకు ఉపాధి కల్పించినప్పుడే బీహార్ నిజంగా అభివృద్ధి చెందుతుందని ఆయన నొక్కి చెప్పారు.

**పేదల దోపిడీ, కుటుంబ పాలన: కాంగ్రెస్-ఆర్జేడీపై మోదీ అస్త్రాలు**

ప్రధాని మోదీ తన ప్రసంగంలో కాంగ్రెస్, ఆర్జేడీల గత పాలనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రస్తుత తరానికి రెండు దశాబ్దాల పాటు ఈ పార్టీల పాలనలో బీహార్ ఎంత వెనుకబడిందనే విషయాలు తెలియాలని ఆయన అభిప్రాయపడ్డారు. "పేదలకు సంబంధించిన ధనం వారికి చేరడం అసాధ్యంగా మారింది. ఆనాటి పాలనలో పేదల నుంచి నిధులను ఎలా దోచుకోవాలనే ఆలోచన మాత్రమే ఉండేది" అని ఆయన తీవ్రంగా ఆరోపించారు.

## 90 పాఠశాలలకు బాంబు బెదిరింపులు

ఢిల్లీ/బెంగళూరు: దిల్లీతో పాటు బెంగళూరులోని 90కి పైగా ప్రైవేటు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం దేశవ్యాప్తంగా కలకలం రేగింది. బెదిరింపు వచ్చిన పాఠశాలల జాబితాలో బెంగళూరులోని మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోనీకి చెందిన స్కూల్ కూడా ఉండటం గమనార్హం. పాఠశాలల్లో భారీగా పేలుడు పదార్థాలను అమర్చామనీ, బాధపడేందుకు మీరంతా సిద్ధంగా ఉండాలని దుండగులు ఈమెయిళ్లు పంపారు. విద్యార్థులను ఏం చేయబోతున్నామో చెబుతామంటూ హింసాత్మక రీతిలో హెచ్చరించారు. అప్రమత్తమైన పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఫైర్ సిబ్బంది పెద్దఎత్తున రంగంలోకి దిగి స్కూళ్లను ఖాళీ చేయించారు. అయితే తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు దొరకలేదని ఇరు రాష్ట్రాల్లోని అధికారులు తెలిపారు.దిల్లీ పాఠశాలలకు బాంబ్ బెదిరింపు మెయిల్స్ రావడం ఇది వరసగా నాలుగోరోజు. గత నాలుగు రోజుల్లో కలిపి మొత్తం 40కి పైగా పాఠశాలకు ఈ హెచ్చరికలు రావడంతో టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఎన్‌క్రిప్టెడ్ నెట్‌వర్క్‌,ల ద్వారా దుండగులు ఈ హెచ్చరికలు పంపుతున్నారని, డార్క్‌నెట్ వాడకం వల్ల వాటిని ట్రాక్ చేయడం కష్టంగా మారినట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా రోజూ బాంబు బెదిరింపులు రావడం వల్ల గురువారం దిల్లీలో అధికారులు పెద్ద ఎత్తున మాక్ డ్రిల్స్ నిర్వహించారు.

**బెంగళూరులో బాంబు బెదిరింపులు**

బెంగళూరులోని 50పైగా పాఠశాలలకు శుక్రవారం ఉదయం బాంబు బెదిరింపులు రావడం రాష్ట్రవ్యాప్తంగా సంచనలంగా మారింది. ఎంఎస్ ధోని గ్లోబల్ స్కూల్‌తో సహా ఆర్.ఆర్.నగర్, కెంగేరీ ప్రాంతాల్లోని వివిధ పాఠశాలలకు మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాఠశాల సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు స్కూళ్లకు చేరుకొని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. దీనిపై సెయింట్? జర్మనీ అకాడమీ స్కూల్‌ప్రిన్సిపాల్‌మోనికా ఆంటోని ఈ సంఘటనపై స్పదించారు."ఈ రోజు ఉదయం 07: 45 గంటలకు మాకు మెయిల్ వచ్చింది. అందులో  తరగతి గదిలో పేలుడు పదార్థాలు ఉన్న నల్లటి సంచులను ఉంచాం. నాకు జీవితం మీద విరక్తి చెందింది. నేను ఆత్మహత్య చేసుకుంటాను. ఈ కాపీని మీడియాకు ఇవ్వండి అని 'రోడ్‌కిల్' పేరుతో మెయిల్‌లో పేర్కొన్నారు" అని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్... ఆరుగురు నక్సల్స్ మృతి

నారాయణపుర్: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపుర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు నక్సల్స్ మృతి చెందారు. అబుజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, భద్రత దళాలతో కలిసి యాంటీ నక్సల్స్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలోనే భద్రత దళాలకు మావోయిస్టులు తారసపడగా ఇరువైపుల నుంచి ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. కాల్పుల అనంతరం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో ఆరుగురు నక్సల్స్ మృత దేహాలను భద్రత దళాలు గుర్తించాయి. ఏకే 47, రైఫిల్స్‌తో పాటు మరికొన్ని ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాదీనం చేసుకున్నాయి. నక్సల్స్ కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతమొందిస్తామని తెలిపారు. ఆ సంకల్పాన్ని నేరవేర్చే దిశగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి అన్నారు. ఈ సందర్భంగా భద్రతా బలగాలను ప్రశంసించారు. ఈ సంవత్సరం జరిగిన ఎన్‌కౌంటర్లలో దాదాపు 221 మంది నక్సలైట్లు హతమయ్యారు.

**లొంగిపోయిన 23 మంది నక్సలైట్లు**

ఇదిలా ఉండగా సుక్మా జిల్లాలో రూ.1.18 కోట్ల రివార్డున్న 23 మంది నక్సలైట్లు లొంగిపోయారు. వారిలో 14 మంది పురుషులు, తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. దీనికి సంబంధించి సుక్మా ఎస్పీ కిరణ్ చౌహాన్ వెల్లడించారు. 23 మంది పేరుమోసిన నక్సలైట్లు లొంగిపోయారని తెలిపారు. మావోయిస్టులందరూ ఆయుధాలు విడిచిపెట్టి జన జీవన స్రవంతిలో చేరాలని తెలిపారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. జులై 5న ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి మాట్లాడారు. రాష్ట్రం త్వరలో నక్సల్ నుంచి విముక్తి పొందుతుందని, ప్రభావిత ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్తుతో సహా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. భారత ప్రభుత్వం అధికారిక ప్రకటన ప్రకారం, 2024లోనే 290 మంది నక్సల్స్‌ను మట్టుబెట్టగా, 1,090 మందిని అరెస్టు చేశారు. 881 మంది లొంగిపోయారు. 2025 మార్చిలో జరిగిన ఎన్?కౌంటర్?లో బీజాపుర్‌లో 50 మందిని, సుక్మాలో 16 మందిని మట్టుబెట్టారు. కాంకేర్, బీజాపుర్‌లలో 22 మంది మరణించారు. 2024-25 సంవత్సరాల్లో ఛత్తీస్‌గడ్‌లోని బస్తర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నక్సలైట్లు భారీ నష్టాలను చవిచూశారు. మావోయిస్టు ప్రధాన కార్యదర్శి బసవరాజుతో సహా అనేక మంది హతమయ్యారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: నేరేడుచర్ల పట్టణం కమలానగర్ వాస్తవ్యులు నూకల వెంకట రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది . వారి మరణానికి చింతిస్తూ, ఆత్మకు శాంతి చేకూరాలని వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, సంతాపం తెలియజేసిన బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సత్యనారాయణరెడ్డి, బీజేపీ నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, అంబటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు


# అక్రమంగా ఇసుక తరలింపు

## -నాలుగు ట్రాక్టర్లు ఒక జేసీబీ పట్టివేత
## -మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్



జులై 18//మనప్రజాప్రతినిధి:మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా నిర్జింత వాగు నుండి ఇసుక తరలిస్తున్నారన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ మద్దూర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నిర్జింత గ్రామ శివారులో నాలుగు ట్రాక్టర్లను ఒక జెసిబి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.కావలి నరసింహులు కనకప్ప, డ్రైవర్, నిర్జింత గ్రామం.కావాలి అంజిలప్ప, బాలప్ప.డ్రైవర్, నిడ్జింత గ్రామం.. బాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, డ్రైవర్ , నిడ్చింత గ్రామం.కావలి శ్రీనివాస్ చిన్నయ్య, డ్రైవర్, నిర్జింత గ్రామం.కొట్టం మాధవరెడ్డి, ఆశిరెడ్డి, నిడ్చింత గ్రామం, జేసీబీ డ్రైవర్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించారు.

# పోలీస్ స్టేషన్ ఆవరణలో వ్యక్తిపై హత్యాయత్నం







మనప్రజాప్రతినిధి//చేర్యాల జనగామ: జనగామ నియోజకవర్గం, కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన నాయిని ప్రతాపరెడ్డి అతని అనుచరులు కలిసి ఆలేటి రామ్ రెడ్డి పై దాడికి దిగారు. భూ తగాదాల కారణంగా పక్కా ప్లాన్ తో నాయిని ప్రతాపరెడ్డి వారి అనుచరులతో కలిసి మొదటగా వైన్స్ పక్కన పర్మిట్ రూంలో ఆలేటి రామ్ రెడ్డి పై కర్రలతో దాడికి దిగారు . దీంతో ఆలేటి రామ్ రెడ్డి చేయి విరిగింది. ప్రాణ భయంతో రామ్ రెడ్డి పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్కు పరుగులు తీశాడు ,అయినా వదలకుండా పక్కా ప్లాన్ ప్రకారం నాయిని ప్రతాపరెడ్డి అతని సొంత కారు తో పోలీస్ స్టేషన్ లోనే సినిమాను తలపించే విధంగా ఆలేటి రాంరెడ్డి నీ డి కొట్టాడు పలుమార్లు కారు తోటి ఢీకొట్టడంతో రామ్ రెడ్డి అక్కడిక్కడే స్పృహ కోల్పోయి పడిపోయాడు. పక్కన డ్యూటీలో ఉన్న పోలీసులు అని చూడకుండా వారిని సైతం ఢీకొట్టి ప్రయత్నం చేయడంతో కొందరు పోలీసులు తప్పించుకున్నారు . పోలీస్ స్టేషన్ అని చూడకుండా కూడా ఇంత దారుణానికి. ఒడిగట్టడంతో భూతగాదాల వల్ల పాత కక్షలే కారణం అంటున్న పోలీసులు.

# అబ్కారి సీఐ నికలిసిన కల్లుగీత కార్మిక సంఘం నాయకులు



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం,చేర్యాల పట్టణ కేంద్రంలోని ఆబ్కారీ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ గా బాధ్యతలు చేపట్టిన నర్సింలు ని తన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసిన కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ చేర్యాల అబ్కారీ స్టేషన్ పరిదిలోనీ గ్రామాలలో కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సిఐ దృష్టి కి తీసుకురావడం జరిగిందన్నారం, వాటికి సిఐ,సానుకూలంగా స్పందించి ఆ సమస్యలు పరిష్కారం చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది, సిఐ,ని కలిసిన వారిలో చేర్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు అనగొని నర్సింలు ఆకుల కనకయ్య మద్దూరుమండల అద్యక్షులు పొతుగంటి లింగం దుల్మిట్ట సొసైటీ అద్యక్షులు తాళ్ళపల్లి కనకయ్య దుల్మిట్ట మండల నాయకులు నాచగొని శ్రీనివాస్ జాలపల్లి సొసైటీ అధ్యక్షులు బందారం కనకాంబరం చేర్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గుడాల గణేష్ పచ్చిమడ్ల రాములు చేర్యాల పట్టణ నాయకులు నేరెళ్ల నరేష్, బొంగోనీ భాస్కర్, గుడాల రాజయ్య, బుడిగె శ్రీనివాస్, పచ్చిమడ్ల క్రిష్ణమూర్తి, బూడిద చెందు, సోషల్ మీడియా కన్వీనర్ ఏలికట్టే రాము తదితరులు పాల్గొన్నారు

# అసత్య ప్రచారాన్ని ఖండించిన పద్మశాలి సేవాసంఘం సభ్యులు

సదాశివపేట్ జులై 18( మన ప్రజాప్రతినిధి) :సదాశివపేట పట్టణం, చేనేతసహకార సంఘభవనము నందు పట్టణపద్మశాలి సేవాసమాజము అధ్యక్షులు మేకల జనార్దన్ అధ్యక్షతను వహించగా ప్రధాన కార్యదర్శి యెన్నం మల్లేశం ఆధ్వర్యంలో పత్రికా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే తేది :16-07-2025 బుధవారము రోజున మునిపల్లి విశ్వనాథం పోలీస్ స్టేషన్లో ఇచ్చినటువంటి దరఖాస్తుకు గాను పత్రికా ముఖంగా ఇస్తున్నటువంటి వివరణ ఇది. ఇక్కడ అతను చెప్పిన నాలుగు గల్లీల పూర్వ పెద్దమనుషులు, పట్టణ పద్మశాలి యువజన సంఘం 131/1982 సదాశివపేట డాక్యుమెంట్ ద్వారా స్థలమును కొని, ఇట్టి స్థలమును పద్మశాలి కమ్యూనిటీ భవనము కట్టుటకొరకు వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. దానిని దృష్టిలో ఉంచుకొని మన స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పద్మశాలి కమ్యూనిటీ భవనము నిర్మించుట కొరకు చొరవ తీసుకొని ఇట్టి స్థలము నందు కూర్చోవడానికి ఒక హాలును నిర్మించినారు. ఈ భవన నిర్మాణం ఇంకా పూర్తికావల్సి ఉంది. దానిని పూర్తి చేయడానికి ప్రభుత్వం నుండి నిధులసేకరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఇందుకు ఇతర గల్లీల కులపెద్దలు కూడా ఏకీభవించారు.ఒక్క మునిపల్లి విశ్వనాథం లోపలికోటకు చెందిన కొంతమంది వారి అనుచరులు తప్ప మిగిలిన మూడు దైవాల కులపెద్దలు ఏమ్మెల్యే చింతా ప్రభాకర్, గోపాల్ సపోర్టుగా ఉండి ఆ భవన నిర్మాణాన్ని పూర్తి చేయించుకోవాలని కృషి చేస్తున్నారు. ఇట్టి మంచి కార్యక్రమానికి రాజకీయ స్వలాభపేక్షతో, ఈర్ష్యాభావంతో దీనిని రాజకీయ కుట్ర చేయాలని వారు ప్రయతిన్నిస్తున్నారు. మునిపల్లి విశ్వనాథం ఇప్పటికైనా మీరు చేసే తప్పుడు ప్రచారాన్ని మానుకొని మాతో ఏకీభవించి భవన నిర్మాణం పూర్తి అయ్యేలా



నాలుగు కుల దైవాల పెద్ద మనుషులు సూచించిన విధంగా పట్టణ పద్మశాలి సేవాసంఘం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించడం జరిగింది. ఈ భవనం అన్ని గల్లీల పద్మశాలీయులకు సంబంధించినది. ఇట్టి భవనము పూర్తి అయ్యాక అన్ని గల్లీల పద్మశాలీయులు ఉపయోగించుకోవచ్చని తెలియజేయుచున్నాము. ఇట్టి స్థలము గొల్లకేరిలో ఉండడం వలన భవన నిర్మాణ పనులను మరియు దాని సంరక్షణ కొరకు గొల్లకేరి పద్మశాలీయులు ముందుడుటకు గాను అన్ని గల్లీల కులపెద్దలు తీర్మానించారు.చింతా గోపాల్, మధునాల నర్సింలు, చింతా ఆనంద్ లు మునిపల్లి విశ్వనాథంపై దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఇది అసత్య ప్రచారము, అవాస్తవమని, అతను పద్మశాలీలను తప్పుతోవపట్టిస్తూ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, గోపాల్ ని బదలాం చేయుటకు ప్రయత్నిస్తున్నాడని మిగిలిన మూడు కుల దైవముల కుల పెద్దలు పత్రికాముఖంగా తెలియజేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణపద్మశాలి సేవాసంఘం అధ్యక్షులు మేకల జనార్ధన్, గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వానాథం, ప్రధాన కార్యదర్శి యెన్నం మల్లేశం, ఉపాధక్షులు మధునాల నర్సింలు, చిల్వేరి వెంకటేశం, వెంకటాపురం నగేష్, గుజ్జరి ఆంజనేయులు, కొంగరి ప్రభు, చిల్వేరిరవి, అడ్డగట్ల మనోహర్, శంకర్, గాజుల శ్రీనివాస్, సోమ శంకర్ మరియు పద్మశాలి మూడు గల్లీల కులసంఘం పెద్దలు పాల్గొన్నారు.

# దిశ కమిటీ మీటింగ్

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ మల్కాజ్గిరి: మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ మీటింగ్ లో దిశ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్,మరియు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహచర ఎమ్మెల్యే గారితో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భగా ఉప్పల్ నియోజకవర్గం లోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 100 పడకల ఆసుపత్రి అలాగే గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కి స్థలం మధ్యాహ్న భోజన పథకం లో పనిచేసే వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని వేరే స్కూల్ పేర్లు పెడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న వారి పర్మిషన్ రద్దు






చేయాలని అలాగే డబుల్ బెడ్ రూం లో లిఫ్ట్ లు పనిచేయడం లేదు అని ప్రభుత్వ అధికారులను బెదిరిస్తున్న గారి మీద చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్నకు ఎస్ బి ఐ వారి లాకర్ అందజేత

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం రోజున అనగా తేదీ 18-07-2025 న ఎస్ బి ఐ కొమురవెల్లి బ్రాంచ్ వారు సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయల విలువచేసే లాకర్ ని కార్యనిర్వహణాధికారి శ్రీమతి అన్నపూర్ణ కి, డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.భువనేశ్వరి, చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్,సిద్దిపేట రీజినల్ మేనేజర్




కె మారుతి,సిద్దిపేట జోనల్ అధికారి క్రాంతి కుమార్, కొమురవెల్లి బ్రాంచ్ మేనేజర్ అర్జున్,ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు సురేందర్ రెడ్డి,మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బోనాల పండుగ సూరారం గ్రామంలో

సదాశివపేటజులై18//మన ప్రజాప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామంలో ఆషాడ మాసం సందర్భంగా బోనాల ఊరేగింపును డప్పు చప్పులతో చిందులు వేస్తూ, అమ్మవారి పాటలతో డ్యాన్సులు చేస్తూ అంగరంగ వైభవంగా బోనాలను అమ్మవారి గుడి వద్దకు బోనాల



జాతరను చేయడం జరిగింది, తర్వాత అమ్మవారికి బోనాలను నైవేద్యాలను సమర్పించి ముక్కులు తీర్చుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సూరారం గ్రామ పెద్దలు చిన్న పెద్ద తేడా లేకుండా బోనాలు పండుగ ఘనంగా నిర్వహించారు

# ఒకే కులం,ఒకే మతం,ఒకే దేవుడు

సదాశివపేట జూలై 17//మనప్రజాప్రతినిధి:సదాశివపేట మండలంలోని గ్రామం కోనాపూర్ ఘనంగా మొహారం పండగ,ఈ సందర్భంగా కోనాపూర్ బక్కప్ప పీర్లకు దట్టీలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందిరం మసీదు ఒక్కటే దైవాన్ని హిందువుగా మాదిరిగా అర్పించిన,ముస్లీం తరహాలో ప్రార్థించిన ఒక్కటే,ఎందుకంటే మనుషులంతా ఒకే విదంగా ఉన్నారు కూడా,తేడా అనేది పైపైనే,చేసేంత వరకే,పురాణాలైన ఖురానైనా ఒక్కటే, కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయడం



జరుగుతుందని,మనుషులందరు వేరైనా మనందరి రక్తం ఒక్కటే అన్నారు,గ్రామంలో విదులగుండా పీర్లను ఉరేగించి ఒక చోటకు ప్రజలందరి చేసి అలవా,ఆటపాటలతో సంతోషంగా పండగను జరుపుకోవడం సంతోషం అన్నారు, ప్రతి సంవత్సరం సంప్రదాయం సంప్రదాయాలను గౌరవించుకుంటు ఒకరినొకరు పలకరించుకుంటు అన్నతమ్ములా కలిసి మెలసి ఉండటం పీర్ల పండగ ప్రత్యేక అని అన్నారు,గ్రామీణ వ్యవస్థను గ్రామ గ్రామ సంప్రదాయాలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అలాగే గ్రామంలో ప్రతి సంవత్సరం జరిగే అతిపెద్ద పండుగగా కొనసాగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మా గ్రామ సాహెబ్ మహబూబ్ అలీ,గ్రామ మైనారిటీ పెద్దలు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం, తరిగొప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్, ఆధ్వర్యంలో తరిగొప్పుల మండల కేంద్రంలోని, అంకుశాపురం,కొత్త తండా,మాన్సింగ్ తండా, వాచ్య తండా,గ్రామ శాఖ అధ్యక్షుల అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం



నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులుసీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, యూత్ సభ్యులు,కలిసి సుమారు నాలుగు వందల మంది ఈ మీటింగ్ లో పాల్గొన్నారు.



# విద్యార్థులకు రుచికరమైన భోజనం వడ్డించాలి

**-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.**

సదాశివపేట జులై 18 (మన ప్రజా ప్రతినిధి) :శుక్రవారం రోజున సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలు ఇంగ్లీష్ మరియు ఉర్దూ మీడియం,ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలనీ) పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో ఉర్దూ, ఇంగ్లీష్,తెలుగువ్రాయించి,చదివించడం




జరిగిందని,అనంతరం ప్రాథమికోన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు తరగతి వారిగా గణితం సామర్థ్యాలను చేయించడం జరిగిందని, మధ్యాహ్న భోజనం వంటశాలను పరిశీలించి, రుచికరంగా వడ్డించాలని తెలపడం జరిగిందని ఆవరణలో పెంచిన కిచెన్ గార్డెన్ బాగుందని హెచ్.ఎంను అభినందించడం జరిగిందని తెలిపారు.మండలంలోని మధ్యాహ్న భోజనము వండుతున్న పాఠశాలలో మెన్యూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని వండి వడ్డించాలని తెలపడం జరిగిందని,ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీలో వివిధ సబ్జెక్టుల లో విద్యార్థులను పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు భబిత, సిరాజుద్దీన్, సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: కొమ్మూరి నాయకత్వంలో జనగామ నియోజకవర్గ అభివృద్ధి చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మురవి జనగామ నియోజకవర్గం, చేర్యాల పట్టణ కేంద్రంలోని డిసిసి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం,చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్మురవి మాట్లాడుతూ, ప్రజా



ప్రభుత్వంలో సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అందుబాటులో ఉండాలని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, గ్రామాల్లో టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విన్యాసాలను చూసి ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారని, ఎమ్మెల్యే పల్లా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని పల్లకి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలని వాక్యానించారు,రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలో సంక్షేమాలకు అభివృద్ధిలో ముందున్న రాష్ట్రం,తెలంగాణ రాష్ట్రమని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం,చేర్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మురవి,కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తడక లింగం, లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ బూడిద కిష్టయ్య, మాజీ కౌన్సిలర్ ముస్త్యాల తార యాదగిరి, చేర్యాల టౌన్ యూత్ నాయకుడు నీలం సన్నీ, నాగపురి గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నమల్లు బాబు, చేర్యాల మండల మైనార్టీ సెల్ నాయకుడు కలీం పాషా,చేన్నమల్ల ఎల్లం,చెన్నమల్ల వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:జనగామనియోజకవర్గం,చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా వేముల నవీన్ ఇటీవల బాధ్యతలు స్వీకరించగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల చిరంజీవులు ఆధ్వర్యంలో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా సహకరించాలని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సత్వరమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కలిసిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ బందెల మహిపాల్ రెడ్డి, గంగసాని శ్రీకాంత్, శనిగారి రవి, తదితరులు పాల్గొన్నారు



మన ప్రజాప్రతినిధి దినపత్రిక

శనివారం జూలై 19 2025



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:జనగాం నియోజకవర్గం, తరిగొప్పుల మండలంలోని బొంత గట్టు నాగారంగ్రామంలో,బోత్తలాపర్రె గ్రామంలో,జల్బాయ్ తండా గ్రామంలో మరియు భోజ్య తండా బోత్తలాపర్రె గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎన్నికల క్లస్టర్ ఇన్చార్జ్ ఉడుగుల కిష్టయ్య, మరియు మామిడాల రాజు,ముఖ్య అతిధులుగా హాజరయ్యారు ఈ సమావేశం లో మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అదే శానుసారం రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగర వేసేదిశగా,కార్యకర్తలు, నాయకులు,కష్టపడి పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి,బొంత గట్టు నాగారం,బోత్తలాపర్రె గ్రామ శాఖ అధ్యక్షులు జాలం, అధ్యక్షులు,జాల్ బాయ్, గ్రామ శాఖ అధ్యక్షులు కాపుర్య, మరియు భోజ్య తండా గ్రామ శాఖ అధ్యక్షులు దేవ,నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు

# రేపాక గ్రామం కు బస్ సదుపాయం కల్పించిన ఎమ్మెల్యే





మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 18 జులై : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లో రేపాక గ్రామం కు బస్సు సౌకర్యం లేని కారణంగా ప్రజలు ఇబ్బంది పడేవారు అని రేపాక గ్రామం మాజీ ఎంపిటిసి కథ సుమలత మల్లేశం తెలియజేశారు. రేపాక గ్రామం కు బస్సు సౌకర్యం కల్పించాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకు వెళ్లడం తద్వారా వెనువెంటనే ఎమ్మెల్యే బస్సు సదుపాయం కల్పించారు. హుస్నాబాద్ బెజ్జంకీ రేపాక ఇల్లంతకుంట వేములవాడ కు నూతన బస్ సదుపాయం కల్పించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మనకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఉట్కూరు రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి గ్రామస్తులు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆనంద్ రెడ్డి, రాం లింగారెడ్డి సీత మల్లయ్య, కరొబారి బాబు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# హెడ్ కానిస్టేబుల్స్ గా ఉద్యోగోన్నతి




మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయి. ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి. కె.నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా. మిఠాయి పంచి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ నడిగూడెం పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ వి.ఉపేందర్, పాలకివీడు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ బి.వెంకటేశ్వర్లు, మునగాల పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ జి.శ్రీకాంత్ లు ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ప్రమోషన్ పొందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఎస్పీతో పాటు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఎ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఎ ఆర్ డిఎస్పీ నరసింహ చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.


# కరుణించిన వరుణుడు సంతోష సాగరంలో రైతాంగం



మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్ నియోజకవర్గంలో గల ఝురాసంగం మండలంలో అధిక వర్షపాతమ్ నమోదు కావడం తో వర్షంకోసం ఎదురుచూసిన రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఉరుములు మెరుపులతో అధిక వర్షపాతం నమోదు కావడం తో కాలువలు, చెరువులు లలోకి వర్షపునీరు చేరడంతో చెరువులు నిండిపోయాయి. వర్షంలేక నిరుత్సాహ పడిన రైతులు రేపటి నుండి రెట్టింపు ఉత్సాహంతో పొలాలవైపు పరిగెడతారనుకోవడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఆటలకు జాగా కరువు

- -పాఠశాలల్లో కనరాని ఆటస్థలాలు
- -క్రమంగా కనుమరుగవుతున్న ఆటలు
- -గణతంత్ర, స్వాత్రత్య దినోత్సవాళ్ళకే పరిమితం
- -మద్దూరు మండలంలో 9 జిల్లా పరిషత్ పాఠశాలలు



మద్దూరుజులై18//మనప్రజాప్రతినిధి:మద్దూరు మండల వివిధ పాఠశాలల్లో ఆటలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఆటల కోసం ప్రత్యేక పిరియడ్ ఉండటం లేదు. చాలా స్కూళ్లు స్పోర్ట్స్ పీరియడ్ నె ఎత్తేశాయి. దీంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. పాఠశాలల్లో క్రీడాలకు ప్రాధాన్యం ఉండటం లేదు. ప్రైవేట్ పాఠశాలల్లో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలు క్రీడలకు ప్రాత్యాన్నమిస్తున్నాయి. అయితే, ఆటలు ఆడేందుకు బడులలో ఆటస్థలాలు ఉండటం లేదు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ప్రత్యేకంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి భవిష్యత్తులో జరిగే జాతీయ, అంతర్జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడలలో యువత రాణించేలా చర్యలు చేపడుతుంటే.. అందుకు అనుగుణంగా పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఉండటంలేదు. క్రీడల్లో యువత రాణించాలంటే పాఠశాలల స్థాయి నుంచే ఆటల పట్ల విద్యార్థులకు అసక్తి కల్పించాలి . అన్ని వసతులతో ఆటస్థలాలు ఉండేలా చర్యలు తీసుకుంటే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. మైదానాలు ఎక్కడ?మద్దూరు మండలం వివిధ గ్రామాల జిల్లా పరిషత్ పాఠశాలలో క్రీడ మైదానం పిఈటి లేని 6 పాఠశాలలు రెనివట్ల, మోమినాపూర్, మద్దూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, పల్లెర్ల, దోరపల్లి, మద్దూరు ఉర్దూ మీడియం, పాఠశాలల్లో ఆటస్థలాలు లేకపోవడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ఒకవేళ ఆటస్థలాలు ఉన్న పీఈటీలు లేకపోవడం బాధాకరం. ఆరోగ్యంపై ప్రభావం చదువుతోపాటు ఆటలు ఉన్నప్పుడే పిల్లలు మానసికంగా, ఆరోగ్యంగా ఎదుగుతారు. మానసికంగా శరీరకంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. పిల్లలు ఆటలు ఆడేందుకు ప్రతి స్కూల్లో ప్లే గ్రౌండ్ తప్పనిసరిగా ఉండేలా, ప్రత్యేక పిరియడ్ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పుడే యువత క్రీడల్లోరాణించగలరని,ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి కోరారు.




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి కామేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసుల ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, కామేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఇన్ పేషంట్ వార్డ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న సోహాయిల్ తో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలు తనిఖీ చేశారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ ఏం ఏం బాధ్యతలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిట్ లు ఎంత మంది, సిబ్బంది ఎంత మంది ఉంది అడిగి తెలుసుకున్నారు. ఇడిడి క్యాలండర్ గురించి అడిగి అప్ డేట్ చేయక పోవడంతో వెంటనే చేయాలన్నారు. స్టాఫ్ టూర్ ప్రోగ్రామ్స్ ఖచ్చితంగా నమోదు చేయాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పిదపనే టూర్ ప్రోగ్రామ్స్ లో నమోదుచేసి వెళ్లాలని అన్నారు. ఏఎన్సి రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంసిహెచ్ పోర్టల్ లో అప్ డేట్ చేయాలన్నారు.గర్భిణులకు అందించు వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో లేబర్ రూమ్, సిబ్బంది అందుబాటులో ఉన్నందున సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసులు చేపట్టాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 13 సబ్ సెంటర్లు, 64 మంది ఆశాలు ఉన్నారని, ఇడిడి ప్రకారం గర్భిణులను ఫాలో అప్ చేయాలన్నారు. ప్రసవాలు కనీసం 30 జరగాలన్నారు.శుక్రవారం డ్రై డే ను పాటించాలన్నారు. ఎన్ని ఓపిలు ఎంత మంది వస్తున్నది, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా కేసులు ఎన్ని నమోదు అయినవి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందుల జాబితా తయారుచేసి, మందులు స్టాక్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. అనంతరం పశు వైద్యశాల వద్దకు వెళ్లి, చికిత్స కు వచ్చిన మేకలను కలెక్టర్ పరిశీలించారు. సోమాటైటిస్ తో మేకలు బాధపడుతున్నట్లు పశు వైద్య అధికారి తెలిపి, మందులు సరఫరా కావాలన్నారు. భవనం శిథిలావస్థకు చేరినందున పీఆర్ ఇంజనీరింగ్ శాఖతో ఎస్టిమేట్ వేసి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అక్కడ ఉన్న వారితో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని గేదెలు ఉన్నవి, ఎంత పాల ఉత్పత్తి జరుగుతుంది, పాలు ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తామని, బిల్లులు ప్రతి సోమవారం ఖాతాలో జమచేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా వైద్యాధికారిని డా. శిరీష, పశు వైద్య అధికారి డా. జి. నాగులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు






మన ప్రజాప్రతినిధి దినపత్రిక
శనివారం జూలై 19 2025


# ఐఎన్టీయూసీ బృందం...



నత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 18:ఇటీవల సింగరేణి సంస్థలో డైరెక్టర్ ( పర్సనల్ , అడ్మినిస్ట్రేషన్ , వెల్ఫేర్ ) గా నియమింపబడి మొదటిసారి సత్తుపల్లి విచ్చేసిన గౌతమ్ పోట్రు , ఐ.ఏ.ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐఎన్టీయూసీ ) సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మరియు ఐఎన్టీయూసీ బృందం పూల బొకేతో స్వాగతించి శుభాకాంక్షలు తెలియపరచి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలోనే సత్తుపల్లి నుండి అత్యధికంగా సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతుందని ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ నియామకం చేపట్టాలని , జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని , ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన పి.వి.ఎన్ కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచాలని ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ , స్విమ్మింగ్ పూల్ , ఓపెన్ జిమ్ మరియు భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు , పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) నాయకులు కిషన్ రావు , రఫీ , రషీద్ , నాగేందర్ , శ్రీనివాసరావు , నరేందర్ , శ్రీధర్ , మోసిన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిజెపి గెలిపే లక్ష్యంగా పనిచేయాలి



-బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

మనప్రజాప్రతినిధి//చేగుంట జులై 18 : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు,భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్బంగా,మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండల పరిధిలోని జెడ్పిటిసి, ఎంపీటీసీ లతో పాటుగా అన్ని గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులని గెలిపించుకునే దిశగా, ఎంపీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరిశంకర్,రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు కర్ణం గణేష్ రవికుమార్, చింతల భూపాల్, నాగభూషణం, బాలచందర్, బిక్షపతి, గడ్డమీద సుజాత, లావణ్య, హరిశంకర్, సాయి ప్రసాద్, సాయిరాజ్, దాస్, సాయిబాబా, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు పునాదులు వేయండి



నర్సింగ్/చేగుంట 18 జూలై – 2025: పాఠశాలలకు కళాశాలలకు విద్యార్థినీ విద్యార్థులను పంపించి హాజరు శాతం పెంచి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నార్సింగి మండల కేంద్రంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి జడ్పీహెచ్ఎస్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలను, వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, ఫ్రైడే డ్రై డే కార్యక్రమ నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా,సంక్షేమమే లక్ష్యంగా, ముందుకు పోతుందని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలో చదువుకునే విద్యార్థిని,విద్యార్థులను తప్పనిసరిగా, బడికి పంపించి నూరు శాతం హాజరు శాతమే లక్ష్యంగా పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు బాసటగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు, పండుగలని,వ్యవసాయ పనులని, పిల్లలను బడికి వెళ్లకుండా మాన్పించడం వల్ల, హాజరు కోల్పోవడంతో పాటు పాఠాలలో వెనుకబడి విద్యలో వెనుకబాటు తనం కనపడుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో, చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమ మార్కులే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మెరుగైన వసతులు, నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. గత సంవత్సరం లో 10వ తరగతి ఫలితాల్లో మంచి పర్సంటేజీ తీసుకురావడం జరిగిందని, ఇంటర్లో డ్రాప్ అవుట్లు కారణంగా, పర్సంటేజీలో వెనుకబడి ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో ఉత్తమ పర్సంటేజ్, లక్ష్యంగా ముందుకుపోతున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో తల్లిదండ్రులు, చదువులు చెప్పే గురువులు తోడ్పాటు నందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తూ సాధ్యమైనంత తొందరగా ఇండ్లు నిర్మించుకోవాలని దశలవారీగా బిల్లులు అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులు అకౌంట్లో,డబ్బులు జమ అవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమ అమలు తీరును స్వయంగా పరిశీలించి ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు,నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల, లార్వాను పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ, అధికారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగా బాయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అడ్మిషన్ పొందిన... స్కూల్లో జాయిన్ కానివ్వట్లేదు..



మనప్రజాప్రతినిధి //ఖమ్మం జిల్లా:ఇంటి వద్దనే విద్యార్థులు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పై చర్యలు తీసుకోండి.కలెక్టరుకు వినతి పత్రం:టిఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ల సత్యనారాయణ.దేవుడు కరుణించిన గాని, పూజారి వరం ఇవ్వటం లేదు, అన్నట్లుగా ఉన్నది బెస్ట్ అవైలబుల్స్ లో చదివే విద్యార్థుల పరిస్థితి. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జాయిన్ కావడానికి వెళ్తే, జాయిన్ చేసుకోవట్లేదని పలువురు విద్యార్థి సంఘ నాయకులు, టిఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యనారాయణ ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రం అందజేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులైనా గాని ఇంతవరకు బెస్ట్ అవైలబుల్స్ స్కూల్స్ నడిపించే యాజమాన్యాలు విద్యార్థులను జాయిన్ చేసుకోవట్లేదని వారు కలెక్టర్ ముందు వాపోయారు. గత విద్యా సంవత్సరంలో పెండింగ్ లో ఉన్న స్కూల్ బకాయలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని దానికి నిరసనగానే బెస్ట్ అవైలబుల్స్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న స్కూల్స్ యాజమాన్యాలు విద్యార్థులను చేర్చుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వారు తెలిపారు. అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యాలకి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య విద్యార్థిని, విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోవాల్సి వస్తుందని ఖమ్మం జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. తక్షణమే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అడ్మిషన్ స్వీకరించే విధంగా అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యాన్ని, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, సత్యనారాయణ, అర్జున్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీ నివాస్ రెడ్డి




మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జూలై 18 : హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్" జగ్గారెడ్డి ని చేగుంట మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ ఆధ్వర్యములో జరిగే మహంకాళి అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), కాశపోయిన భాస్కర్, అంకన్న గారి సాయికుమార్గౌడ్, తాడెం వెంగళరావు, కోమటిరెడ్డి పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ అభివృద్ధి కార్యక్రమాలు



సదాశివపేట జులై 18//మనప్రజాప్రతినిధి:సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా–సదాశివపేట శాఖ వారి సహకారంతో నిర్మాణ్ సంస్థ వారు వివిధఅభివృద్ధి కార్యక్రమాలుచేయడం జరిగిందని ముఖ్యంగావిద్యార్థులకు మంచినీటి కోసం ఆర్వో ప్లాంట్, కంప్యూటర్లు, ప్రింటర్ కం జిరాక్స్, మైక్ సెట్, 25 డ్యూయల్ డెస్కులు,2 అర్మారాలు, ఆఫీస్ ఫర్నిచర్, స్పోర్ట్స్ మెటీరియల్ అందించడం జరిగిందని, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం టాయిలెట్స్ నిర్మాణం చేశారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు, ఇట్టి సహకారం అందించిన ఎస్బిఐ సదాశివపేట బ్యాంక్ మేనేజర్ శివాజీ రాథోడ్, నిర్మాణ్ సంస్థ అధికారి రంజిత్ కుమార్, పాఠశాల అభివృద్ధికి ముఖ్యకారకులు గ్రామ నాయకులు బింబాదర్ చారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బ్యాంక్ మేనేజర్ శివాజీ రాథోడ్ మాట్లాడుతూ పాఠశాలకు అభివృద్ధికి మునుముందు కావల్సిన తనవంతు సహకారాన్ని అందిస్తారని తెలిపారని, నిర్మాణ సంస్థ అధికారి రంజిత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో ముందుంటామని తెలిపారు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ యువ నాయకులు బింబాదర్ చారి మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా తాను పాఠశాలకు అభివృద్ధిలో పాల్గొనడం సంతోషం కలిగించిందని,ఇట్టి కార్యక్రమానికి సహకరించిన ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ మరియు నిర్మాణ సంస్థ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం నాగరాణి ఇన్చార్జి హెచ్.ఎం రామకోటయ్య,టీచర్స్ సిఆర్పి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక
శనివారం జూలై 19 2025


# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

నేరేడుచర్ల,//మనప్రజాప్రతినిధి: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎన్.సి చార్లెట్ చాప్టర్ క్లబ్ ప్రెసిడెంట్ పారేపల్లి సుధారాణి శ్రీధర్ దాతృత్వంతో గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నేరేడుచర్ల జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో విద్యార్థులకు శుక్రవారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, వి104ఎ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, వాసవి క్లబ్ జిల్లా పిఆర్ ఓ గరినే అరుణకుమారి,డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ వీరవల్లి శ్రీలత.జెడ్ సి గెల్లి లక్ష్మీనర్సింహ రావు,గరినే జ్యోతి తదితరులు పాల్గొన్నారు



# హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం జనగావం నియోజకవర్గం,కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగిన హత్యాయత్నం కేసులో కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్ తెలిపారు.ఎస్సై కేసు వివరాలు తెలియపరుస్తూ తేదీ 17/07/2025 అనగా గురువారంరోజున ఆలేటి రాణి భర్త రాంరెడ్డి,ఇచ్చిన దరఖాస్తు మేరకు కొమరవెల్లి ఎస్ఐ హత్యాయత్నం కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించామని కేసు పరిశోధనలో భాగంగా శుక్రవారం రోజున నిందితులు,నాయిని ప్రతాప్ రెడ్డి,నాయిని యాదిరెడ్డి,రామపురం మహేశ్వరరెడ్డి,నాయిని వెంకట్ రెడ్డి లను అరెస్ట్ చేసి,వారు ఉపయోగించిన కారు,కట్టెలను,ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు కొమురవెల్లి ఎస్ఐ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.



# నీటిని విడుదల చేసిన మంత్రి

పాములపాడు జూలై 18 మనప్రజా ప్రతినిధి : పాములపాడు మండలంలోని, బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుండి (యస్.ఆర్.బి.సి) శ్రీశైలం కుడి గట్టు ప్రధాన కాల్వకు 5000 వేల క్యూసెక్కుల నీటిని రాష్ట్ర రోడ్డు, భవనాల, మౌలిక సదుపాయాలు,పెట్టుబడుల శాఖ ల మంత్రి బీసీ.జనార్దన్ రెడ్డి, నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ.రాజశేఖర్ రెడ్డి లు జల హారతి ఇచ్చి, బటన్ నొక్కి విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ ప్రతి చెరువులను, కుంటలను నీటితో నింపాలన్నదే సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు సమగ్ర చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొంత మేర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులందరికీ ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.ఇస్కాల గ్రామం దగ్గర ఉన్న భవనాశి వాగుపై వంతెన నిర్మించాలని కోరుతూ మంత్రి బీసీ.జనార్దన్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు నాయకులు ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి,ఎం.జాన్ బాబు, తదితరులు కలిసి వినతి పత్రం, బ్రిడ్జి ఎస్టిమేషన్ కాఫీ సమర్పించడం జరిగింది.





ఈ కార్యక్రమంలో ఆర్డీవో- డి.నాగజ్యోతి, ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామాంజి నాయక్, సీఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు, తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్- డి.ఖాజాబీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, వేంపెంట కంభం.మోహన్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు, మద్దూరు తిమ్మారెడ్డి, జూటూరు నాయిని మధు, పలచాని. మహేశ్వర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ- మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ-రవీంద్ర, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.

# రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మిస్సింగ్

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: నా పేరు ఎండి ఫర్ జాన భర్త పేరు అబ్దుల్ రహ్మాన్ మా నివాసం వచ్చేసి సిద్దిపేట జిల్లా సిద్దిపేట పట్టణంలో కెసిఆర్ నగర్ కాలనీలో మేము నివసిస్తున్నాము మా ఇంటి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్:1455//2024 తప్పిపోవడం జరిగింది మా ఇంటి హౌస్ నెంబర్ 10 -8/12ఏ- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇన్వెస్టిగేషన్ చేసి మాకు ఎఫ్ఐఆర్ కాపీ ఇస్తా అన్నారు. దయచేసి మా ఇంటికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఎవరికైనా కనబడితే మాకు చెప్పగలరు మా ఫోన్ నెంబర్:8978164850.

# నేరేడుచర్ల, పాలకీడు పంచాయతీ కార్యదర్శుల అవగాహన సధస్సు

నేరేడుచర్ల/మనప్రజా ప్రతినిధి: ఈ రోజు డి ఎల్ పీ ఓ సూర్యాపేట ఆధ్వ ర్యం లో నేరేడుచర్ల మండలం పరిధిలోని దిర్శించర్ల గ్రామ పంచాయతీ రైతు వేదిక నందు పంచాయతీ కార్యదర్శులకు మరియు గ్రామ పంచాయతీ రికార్డ్ అప్డేట్ చేయుట పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో నారాయణ రెడ్డి , నేరేడుచర్ల, పాలక వీడు ఎంపీడీఓ డి. సోమసుందర్ రెడ్డి , కె. నాగయ్య మరియు నేరేడుచర్ల ఎంపీవో జి. హరిసింగ్ నేరేడుచర్ల, పాలక వీడు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



# నాగార్జునసాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటి విడుదల చేయాలి

పాలక వీడు( మన ప్రజాప్రతినిధి దినపత్రిక ) :సాగర ఎడమ కాలువకు తక్షణమే నీటి విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు శుక్రవారం నాడు ఆయన పాలక వీడు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ముఖ్య నాయకులతో కలసి పాత్రికేయులతో... ప్రస్తుతం నాగార్జున సాగర్ డ్యాంలో సుమారు 562 అడుగుల మేర నీరు ఉన్నదని, నీరు విడుదల చేయాలని రైతులనుంచి ప్రతిపక్షాల నుంచి ప్రజల నుంచి ఎన్ని రకాల ఒత్తిళ్లు వస్తున్నప్పటికీ మౌనంగా ఉండడం నేరంతో సమానమని ఆయన వ్యాఖ్యానించారు గత వారం రోజులుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పాటు విపరీతమైన ఎండ ఉండడం వల్ల నారుమళ్లు ఎండి పోతున్నాయని రైతుల బాధలను గమనంలో ఉంచుకొని తక్షణమే తాగునీటి అవసరాలకు సాగునీటి అవసరాలకు సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేసి రైతన్న లను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత నెలకొని ఉన్నదని, రైతాజినానికి సరిపడా యూరియాను పిఎసిఎస్ కేంద్రాల్లో నిలువ ఉంచాలని అధిక ధరలకు యూరియా విక్రయించే డీలర్ పై చర్య తీసుకోవాలని ఇంకా కొంతమంది రైతులు విత్తనాలు చల్లాల్సి ఉన్నందున నాణ్యమైన విత్తనాలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో అందుబాటులో ఉంచి రైతులకు అండగా ఉండాలని ఆయన కోరారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ నాయకులు పరి క భరత్ శివ శీలం రాంబాబు ఉన్నారు




# కలిషితమైన నీటిని, వీధులను పరిశీలించిన జిల్లా అధికారి-చంద్రశేఖర్

పాములపాడు జూలై 18 మనప్రజాప్రతినిధి:పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో కలిషితమైన నీటిని, వీధులను జిల్లా మలేరియా అధికారి- చంద్రశేఖర్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్-కృష్ణారెడ్డి లు గ్రామ సర్పంచ్ చింతల. నారాయణ, వైద్య సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కుళాయి నీటి నమూనాలను, గ్రామంలో కలుషితమైన ప్రదేశాలను పరిశీలించారు. మురికి నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాలలో క్రిమి సంహారక మందును పిచికారి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి-చంద్రశేఖర్, సబ్ యూనిట్ ఆఫీసర్- కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వారు నీళ్ల ట్యాంకులను కనీసం 10, 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి, క్లోరినైజేషన్ చేయించాలని అన్నారు. అదేవిధంగా గ్రామంలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని, మురికి కలవలలో ఉన్న మలినాలను తొలగించి, ఆ ప్రాంతాలలో దోమలు ఉత్పత్తి కాకుండా బ్రిచింగ్ పౌడర్ ను, వేస్ట్ ఆయిల్ ను చల్లించాలన్నారు. రాత్రి సమయాలలో వీధులలో పొగమందును కొట్టించాలన్నారు. గ్రామ ప్రజలకు నీళ్లను,మినరల్ వాటర్ ను కాచి చల్లార్చి తాగాలన్నారు. మనము త్రాగే నీళ్లలో క్లోరిన్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ విధంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల వల్ల వచ్చే మలేరియా, డయేరియా, అతిసారా, డెంగ్యూ, బోదకాలు వంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ఎవరికి ఎటువంటి ఆరోగ్య సమస్య తలెత్తిన మీ గ్రామంలోని సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశ వర్కర్లను సంప్రదించాలన్నారు. వారితో నయం కాకుంటే పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్- మల్లికార్జున, సూపర్వైజర్- మద్దయ్య, ఎమ్ఐ హెచ్పి- రత్నమ్మ, హెల్త్ అసిస్టెంట్లు పుల్లయ్య, శ్రీరాములు, గ్రామంలోని ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.



